प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

**संचार विभाग**, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
**Department of Communication**, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai - 400 001 फोन/Phone: 022 - 2266 0502

17 అక్టోబర్ 2024

# పత్రికా ప్రకటన
# కాథలిక్ సహకార పట్టణ బ్యాంక్ లిమిటెడ్, తెలంగాణ పై భారతీయ రిజర్వ్ బ్యాంక్ నగదు జరిమానా విధింపు

"డిపాజిట్ ఖాతాల నిర్వహణ -ప్రాథమిక (అర్బన్) సహకార బ్యాంకులు', అడ్వాన్స్‌ల నిర్వహణ-UCBలు మరియు డైరెక్టర్లకు, బంధువులకు, వారికి ప్రమేయం ఉన్న వ్యాపార సంస్థలు/స్థాపనలకు ఋణాలు మరియు అడ్వాన్సులకు" సంబంధించి ఆర్బీఐ రూపొందించిన మార్గనిర్దేశాలను అనుసరించకపోవడం వలన రిజర్వ్ బ్యాంక్ తనకు బ్యాంకింగ్ నియంత్రణ చట్టం -1949 లోని సెక్షన్ 47A(1)(c) తో పాటు 46(4)(i) మరియు సెక్షన్ 56 ల ద్వారా సంక్రమించిన అధికారం ఆధారంగా అక్టోబర్ 07, 2024 తేదీన జారీ చేసిన ఒక ఉత్తర్వు ద్వారా కాథలిక్ సహకార పట్టణ బ్యాంక్ లిమిటెడ్, తెలంగాణ, (బ్యాంక్), వారి పై రూ.3 లక్షలు (మూడు లక్షల రూపాయలు మాత్రమే) ద్రవ్య జరిమానా విధించడమైనది.

అక్టోబర్, 2023 న ఆర్బీఐ జరిపిన సమగ్ర పరిశీలన ద్వారా బ్యాంకు ఆర్బీఐ ఆదేశాలను పాటించకపోవడం మరియు దానికి సంబంధించిన అన్ని ప్రత్యుత్తరాల పర్యవేక్షక నిర్ధారణల ఆధారంగా, రిజర్వ్ బ్యాంక్ పేర్కొన్న నియమాలను అనుసరించుటలో విఫలమైనందుకు బ్యాంకు పై ఎందుకు జరిమానా విధించరాదో వివరణ ఇవ్వవలసిందిగా నోటీసు జారీచేయడమైనది. భారతీయ రిజర్వ్ బ్యాంకు నోటీసుకు బ్యాంకు వారి వివరణ పరిశీలించిన తరువాత, మరియు బ్యాంకుతో సంప్రదింపుల్లో భాగంగా వారి మౌఖిక వివరణ పరిగణించిన పిమ్మట, దిగువ పేర్కొన్న నిర్దిష్ట నిబంధనలను అనుసరించుటలో లోపాలకు గాను ఆర్బీఐ విధించిన నగదు జరిమానా సరియైనది, సహేతుకమైనదిగా నిర్ధారించడమైనది.

ఈ బ్యాంకు:
(i) నిర్దిష్ట డిపాజిట్ ఖాతాలలో కార్యకలాపాలను పర్యవేక్షించలేదు మరియు ఆ ఖాతాలలో బ్యాలెన్స్ లేకున్నప్పటికీ (బ్యాలెన్స్) నిల్వ నిర్ధారణ లేఖలను జారీ చేసింది.
(ii) డైరెక్టర్ యొక్క బంధువులకు రుణాలు మంజూరు చేసింది.
ఈ చర్య నియంత్రణ అనుపాలనల లోపాలపై ఆధారపడి తీసుకున్నదే తప్ప, బ్యాంక్ తన వినియోగదారులతో కుదుర్చుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటుపై వ్యక్తీకరించే అభిప్రాయంగా అన్వయించుకోరాదు. మరియు, ఈ ద్రవ్య జరిమానా విధించడం వలన బ్యాంకుకు వ్యతిరేకంగా భారతీయ రిజర్వు బ్యాంకు తీసుకునే ఏ ఇతర చర్య ప్రతికూల ప్రభావం చూపదు.

**(పునీత్ పంచోలీ)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2024-2025/1324**